# ఆయిద్దరూ - ఆపై

"అసురశ్రీ"




మొదటి సారిగా ఆ క్లాసులో అడుగు పెట్టాడు రామం. పెట్టీపెట్టడంతోనే పాఠం మొదలు పెట్టబోయాడు. అలవాటు ప్రకారం చొరబడ బోయిన శేషాద్రి పండితుడు పొరపాటు గ్రహించి పోబోయి, ఆగి.

"కని గుండె ఆగినట్టుంది. నీ చిన్ని గది యీ మూరంలో హైమెంతమ్మా, ఉషా." అన్నాడు సహజ చమత్కార ధోరణితో. క్లాసంతా గొల్లుమంది. మళ్ళీ కాస్త యిబ్బందిలో పడిపోయాడు క్రొత్తపండితుడు.

ఆ కల్లోలం అణిగిందాకా వేచి, ఎట్టకేలకు ప్రారంభించాడు. నర్మదానదితీపాతి వ్రత్యాన్ని గూర్చిన పాఠ్యాంశమది.

చాలాసేపు తరగతిలోనే సందేహంకలిగింది ఉషారాణికి! కలఠమే తడవుగా లేచింది! డేంజర్ మార్క్ లేచిందిరోయ్! సైలెన్స్. "క్లాసంతా గప్‌చుప్పయింది ఆమె లేవటంలోగల అంతరార్థం ఊహించగల్గారు.

"పతిదేవునితో అంతయిదిగా అల్లుకుపోలేనిది ఆ ప్రాణికి మోక్షం ఉండదా?" అదీ సందేహం! తనలాంటి అనుభవ శూన్యుడయిన గురువుగార్కి, నవనాగరిక శిష్యవర్గమిచ్చే ఆహ్వాన స్వరూపం ఆ కాలేజీకి పరిచయమైననెల రోజుల్లోనే చవి చూచాడు రామం.

"పారడైజ్‌లాస్ట్‌కి మిల్టన్‌కి గల సంబంధం యేమిటో ఒక తెలుగు లెక్చరర్‌ని ప్రశ్నించటంలో పెద్ద అసహజత లేదుగాని, అటామిక్ థీరీకి డాల్టన్‌కి గల తేడాను తెల్పండిమాష్టారూ! అని ప్రశ్నించేందుకు వెనకాడాదీ శిష్యులు.

"ఈ కాలంలో యిలాంటి పాఠ్యభాగాల్ని ప్రణాళికలో చేర్చటం విద్యాశాఖవారి పొరపాటు. అందుకు నేనేమి చేయగలనండీ, అని జవాబిచ్చాడు.

"నాన్సెన్స్! అండీ' యేమిటీ! తెలుగు పండితులు శిష్యురాల్ని 'అమ్మ' అనో' అమ్మాయీ అనో చనువుగా పిలవాలి గాని! యిలాంటి పెద్దతనంలేని వారికి పెద్దరికం అంటగట్టటంకూడా ఆ శాఖ పొరపాటే! అనుకుంటూ,

"అంతేనా, నా సందేహానికి సమాధానమే లేదంటారా!" అంది.

అవకాశం కోసమే వేచిఉన్నట్లుగా విచ్చల విడిగా నవ్వేశారు ప్రబుద్ధులు. పరాజయం వరించింది రామంమేష్టార్ని! కాలేజీ వదిలిన తర్వాత రూముకుపోతూ నొచ్చుకున్నాడు:

"ఇలాంటి పెంకితనం ఆ నాటి ఆడతనంలో తయారయి ఉండదు. ఆ స్త్రీది అణకువ భక్తి ప్రపత్తులతో కూడిన స్వయం కల్పమైన వ్యక్తిత్వం, నీటి బుడగలాంటి అనుకరణతో కూడిన అహంభావంకాదు. "అవి చెప్పి ఉండాల్సింది, అప్పుడా అల్లరిఅమ్మాయి కళ్ళలో నీళ్ళు తిరిగి ఉండేవి. ఏంలాభం! తనకు 'సందర్భ శుద్ధి'లేదు.

గదికిచేరి జరిగిన సంగతంతా కృష్ణమూర్తితో చెప్పి కంటతడి పెట్టుకున్నంత పని చేశాడు. ఆ తర్వాత యింకొక సంఘటన కూడా జరిగిదింది.

కృష్ణమూర్తి ప్రోత్సాహంతో రచన ప్రారంభించాడు. మొదటి కథఅచ్చయింది దాని పైఉషారాణి విమర్శకూడా వచ్చింది

"భాషకున్న ప్రాధాన్యం భావానికి లేదు. అంతా సనాతన సత్వం వా నవానికి విరుద్ధం! ఇలాంటి అభూత కల్పనలను నా అభిమాన పత్రికలో ప్రచురించినందుకు విచారిస్తున్నాను. ఇకముందిలాంటి తొందరపాటు జరగదని ఆశిస్తున్నాను."

"నా కథను విమర్శించేందు కామెకున్న అర్హతలేమిటసలు!" వళ్లుపట

పట లాడించాడు రామం.

అయితే యీ సంఘటనే వారిద్దరి మధ్య పరిచయం కలగటానికి కారణమైంది తర్వాత ఆదికవి భారతాది పర్వం మొదలు మొన్న మొన్నటి సెక్సు రచన 'ఆమె ఆధారాలు' వరకూ అన్ని పుస్తకాలు చదివాననే నమ్మకం రామానికి! ఈమె విమర్శించిన ఆవాసనం యేపుస్తకంలో ఉందీ అసలు కథంటేనే కల్పనకదా? ఇదీ రామం వాదం.

"ఈ సంఘంలో - వ్యక్తుల్లో నిత్యం జరిగే సంఘటనయదార్థ చిత్రణ! దీనికి పదగుంఫన అవసరంలేదు, 'అందాలబాల, అనురాగమాల, కంబుకంఠి, చంచలనేత్రి, ఇలాంటి అతిశయోక్తులవసరం లేదు స్త్రీ అనే పదానికి. ముక్తసరి సాహిత్యమే నేడు ఆదరణ పొందుతుంది." అనేది ఉషారాణి వాస్తవానికి చెప్పిన నిర్వచనం.

ఉషారాణి తండ్రి రఘువీర్‌గారు ఇండియన్ ఎయిర్ ఫోర్సులో ఫైలట్ లెఫ్టినెంట్‌గా రిటైరయిన సంపన్నుడు. హైదరాబాదులో చాలాబిల్డింగ్స్ ఉన్నాయాయనకు, ప్రస్తుతం ప్రధాన రాబడి వాటి మూలకమైనదే! వారి కుటుంబ భవనపు ప్రెమిసెసెలోనే గల వేరొక గృహంలో అద్దెకుంటున్నారు కృష్ణమూర్తి, రామంలు. వారితో పాటు ఆ పరిసరాల్లో చాలా కుటుంబాలున్నాయి.

రామం ఉషారాణికి ప్రయివేటు మాస్టారిప్పుడు. పరిచయాన్ని స్నేహంగానూ, స్నేహాన్ని ఆత్మీయతగానూ మార్చే గుణంగల కాలం ఆరునెలలు దొర్లిపోయింది కూడా!

విచిత్రమేమిటంటే, ఉషారాణి ముందు ఉపాధ్యాయుడు అనిపించేదానికిబదులుగా తడబాటు చెందే విద్యార్థిలా కనిపించేవాడు రామం! శారీరకంగా విశిష్టమైన మూర్తిమత్వం ఉషారాణికి జన్మతః సిద్ధించినవరం! చిలిపి చూపుల్లో సూటితనం, హొయలనడకల్లో విందుతనం, నిర్లక్ష్యపుమాటల్లో చురుకుదనం ఆమెలోని ప్రత్యేకత!

రామం ఆమెను గురువుగ, దేవతగ ఆరాధించ మొదలుబెట్టిన క్షణంలోనే, అర్హతలు తారుమారైనాయి. అతని మనసులో యీ ఆరాధనాభావం, పవిత్ర బాంధవ్యంగా, ఈ బంధం బలీయంగా పరిణతిచెందే కొద్దీ వీరిద్దరిమధ్య దూరం ఎక్కువకావటంకూడా విశేషమే!

ఈ సందర్భంలో రామం, కృష్ణమూర్తుల గతం కొంత అవసరం. ఇద్దరూ చిరకాలస్నేహితులు. ఇద్దరూ కళాకారులే! ఒకరు కవి, రచయిత! ఇంకొకరు చిత్రకారుడు.

ఆంధ్రా యూనివర్సిటీనుంచి తెలుగులో ఎం.ఎ. పట్టా తీసుకున్న తర్వాత లెక్చరర్‌గా ఉద్యోగంలో ప్రవేశించాడు రామం. కృష్ణమూర్తి అంతకుముందునుంచే హెచ్.యమ్.టి. లో డిజైన్సు డిపార్టుమెంట్‌లో చేస్తున్నాడు. చిత్రరచనపట్లగల ఆసక్తి కారణంగా పై చదువుల కవకాశమున్నా డిప్లొమా'తో చదువుకు స్వస్తి చెప్పాడు.

ఎలిమెంటరి చదువులదగ్గర్నించి వారి మధ్యనున్న సహపాఠిత్వం, సన్నిహి

# ఆ యిద్దరూ - ఆమె

(16వ పేజీ తరువాయి)

"ఇప్పుడు మీ విద్యార్థినిగ మాట్లాడబోవటంలేదు. మీరు కవులు, రచయితలు. మీ అభిమానిగ నా వ్యక్తిగతమైన సమస్యను మీ ముందుంచుతున్నాను. ముందుగా యీ ఉత్తరం చూడండి."

"ఉషా !

సంపదల అందలంలో విహరించవలసిన లక్ష్మీపుత్రికవు నీవు ! కాలం కల్పించిన కలతలకు లొంగిన అతి సామాన్యుణ్ణి నేను !

మన యిద్దరిమధ్యా వారధికూడా సాధ్యంకాని అగాధముంది !

'నీ అంత నేమిట'ని మావయ్యా నిలవేసినా, 'నీది ప్రలోభం !' అని లోకులు నిందించినా, నా అర్హతలు విలవిల్లాడుతాయి! మావయ్య మావయ్య నీ భవిష్యత్తును వెన్నెల సౌధాల్లో భద్రపరచాలని ఆశిస్తున్నారు. నా కోరికా అదే !

పవిత్ర ప్రేమ నాశించిన నిరుపేదను నేను. భగ్నతను ఆహ్వానించగలను. నిన్ను తలపోస్తూ యీ జీవితమంతా పిచ్చివానిలా బ్రతకటంకూడా అదృష్టమే ఉషా ! కాని, నాకే అదృష్టమూ అన్వయించదు. ఏ బాధ్యతలకు బంధితుణ్ణై, నేటి యీ అనర్హతల్ని ఆమోదించానో ఆ కర్తవ్యం యింకా నెరవేరలేదు.

కలలు అందరూ కంటారు! ఊహలు మధురంగానే ఉంటాయి ! కాని, వాస్తవమే నిష్ఠురమైంది. పేదతనం చాల భయంకరమైనది, నీ సున్నితహృదయం సహించలేదు. అందుకేనాకు ....సంబంధించిన నీ గతాన్నంతా మరచిపో! ఇదే ఆఖరుసారిగా ఉత్తరంలో అందుకే .... నాకు సంబంధించిన నీ గతాన్నంతా మరచిపో! ఇదే ఆఖరుసారిగా ఉత్తరంలోనైనా నిన్ను కల్సుకోవటం.

నీ బావ

సుధాకర్."

ఉత్తరం చదవటం పూర్తయింది. నిరుత్తరుడై, బిత్తరచూపులు చూస్తున్నాడు రామం.

"సుధాకర్ మీకు పూర్తిగ అపరిచితుడు. మా అమ్మకు స్వయానా తమ్ముడు. ఆయనకూ మీకూ చాలా విషయాల్లో పోలికలున్నాయి మాస్టారూ ! మీలాగే మౌనంగా, గంభీరంగా ఉంటారు. మాటలూ చేతలూనేరుగా అర్థం కావు కాని, ప్రతిపనీ త్యాగంతో కూడినదే !

చిన్ననాడే మా యిద్దర్నీ దంపతులుగా ఊహించుకొన్నారట! అప్పట్లో నాన్నగారూ యీ నిర్ణయాన్ని హర్షించారట. కాలం తెచ్చినమార్పులతో ఆ కుటుంబ పరిస్థితులు తారుమారయ్యాయి. రెండేళ్ళనించీ అత్తయ్య 'క్షయ'తో హాస్పిటల్లోఉంది. చింతలబరువుతో మామగారుపోయారు.

కుటుంబ భారాన్నంతా తనపై వేసుకున్నాడుబావ బి.యస్.సి.తో చదువు ఆపి, సెక్రటేరియట్ లో యు.డి.సి చేస్తు

న్నారు. ఇద్దరు చెల్లెళ్ళకు పెళ్ళిళ్ళుచేశారు ఇంకా ముగ్గురు పిల్లలు చదువుకుంటు న్నారు.

నాన్నగారు సంస్కార హృదయులే కాని, హోదాని మాత్రమే గౌరవించ గలరాయన. బావను ఇల్లరికం కోరారు అందుకు బావ అంగీకరించలేదు నిరా దరణ గ్రహించి మా యింటికి రావటం కూడా మానివేశారు. అమ్మ యెన్నివిధాల ప్రయత్నించినా యేవిధమైన సహాయా నికి అవకాశమీయలేదు నాకు ఉత్తరాలు మాత్రం రాస్తుండేవారు ఈ మధ్య ఉత్తరం రాశాడు. ఎలా ప్రాణమొప్పిందో

చెప్పండి మాస్టారూ... బావ పేదవాడ యాడని అనురాగం పేదదవుతుందా? బావకి వున్న పొందే అర్హత లేదా? నేనె వరి భార్యనో అయితే తాను మనిషిగా జీవించగలడా?"

రామం ముఖంలో నిశ్చలతే కనబడు తుంది. లోపలి లోకాలు ఉషారాణీ యేమిటి? ఎవరు మాత్రంచూడగలరు!!

నాకులేనిపోని పెద్దరికం అంటగట్టా వేమో, ఉషారాణీ!" అన్నాడు ఐదు నిముషాలు వ్యవధి తీసుకుని.

"కాదు. మీకు హృదయాల భాషలు తెలుసు. త్యాగాల చాటునగల మూగ వ్యధలు హృదయాన్నెంతగా శిథిలం చేస్తాయో మీరెరుగుదురు. చెప్పండి నేను అలిగితే నాన్నగారైనా చలిస్తారు. మీరు చెప్పినదే అక్షరాల పాటిస్తాను." అతని వైపే చూస్తుంది. అవి అమాయకమైన చూపులని తెలుసు రామానికి! కాని, తనను విచిత్రంగా నలిపివేయగల శక్తి వాటి కెందుకుందో మాత్రంతెలియదు.

సరే విను ఉషారాణి! నా అభిప్రాయం చెప్పేందుకుసందేహించను ఎవరికెవరో తెలియని ఈ జీవితంలో హృదయ సమ ర్పణ పవిత్రమైంది అనుభవాలతో మొద్దుబారిన పెద్దలకు, చిగురుటాకుల మనసుల స్పందనలు బలహీనతలుగానే కన్పించవచ్చు. లౌకికంధనాన్ని సంపాది స్తుంది విలువైన మనిషిని ప్రేమించే మనసును మాత్రం పొందలేదు.

మీ అనురాగాన్ని పొందగలిగిన అతడు దురదృష్టవంతుడు కారాదు. మీ సాహచర్యముంటే ఎన్ని కష్టాలయినా సంతోషంగా స్వీకరిస్తాడు. అన్నిటినీ జయించ గలడుకూడా!!

"ఇప్పుడు నా సందేహాలన్నీ తీరాయి మాస్టారూ!" ఆమెముఖం వికసించింది.

పచ్చని దేహం ఒక ఆకర్షణ, గులాబీవర్ణపు దుస్తులు ప్రత్యేక అలం కరణ! ఆ మేలు కలయికతో సంపూర్ణ స్త్రీ మూర్తి ఉషారాణి!!! నిశ్చింతంగా తనకు కొంచెం ముందుగా అర్థంకాని సమస్యలా నడుస్తున్న ఆమెను జవాబు లేని ప్రశ్నలాంటి అతడు అనుసరించాడు.

★